www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN TV
TELANGANA
నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 34 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 27,సోమవారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 34 | Rangareddy | Editor : Yela Purushotham | 27,Monday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## బాలల భవితతో ఆటలాడుతున్న 'కిరణ్ కూల్ డ్రింక్స్'



### కార్మిక శాఖ నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు

నగర నిజం ఏప్రిల్ 26: సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు ప్రభుత్వాలు 'బాల కార్మిక వ్యవస్థ' నిర్మూలనకు భారీగా నిధులు వెచ్చిస్తున్నప్పటికీ, పటాన్‌చెరు పట్టణంలో క్షేత్రస్థాయి పరిస్థితులు విరుద్ధంగా ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాంధీ పార్క్ సమీపంలో ఉన్న 'కిరణ్ కూల్ డ్రింక్స్' దుకాణంలో చిన్నారులతో పనులు చేయిస్తున్న ఘటన వెలుగులోకి రావడంతో ఆగ్రహం వ్యక్తమవుతోంది. చదువుకునే వయస్సులో ఉన్న పిల్లలతో గ్లాసులు కడగించడం, బరువులు మోయించడం వంటి పనులు చేయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రధాన రహదారిపై ఉండే ఈ దుకాణం ముందు రోజూ అధికారులు సంచరిస్తున్నప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హంగా మారింది. పర్యవేక్షణ బాధ్యత కలిగిన కార్మిక శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. క్రమం తప్పకుండా తనిఖీలు చేయాల్సిన శాఖ, ఈ ఘటనను పట్టించుకోకపోవడం వెనుక కారణాలేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల అండతోనే యజమాని ధైర్యంగా వ్యవహరిస్తున్నాడా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో కీలక పాత్ర పోషించాల్సిన కార్మిక శాఖ, కార్యాలయాలకే పరిమితమైందని సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారిపై ఉన్న దుకాణంలోనే చిన్నారులు పనిచేస్తున్న దృశ్యాలు కనిపిస్తుండగా, అంతర్గత ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే తనిఖీలు నిర్వహించి చిన్నారులను రక్షించడంతో పాటు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సంబంధిత కార్మిక శాఖ అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేత



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26, నగర నిజం ప్రతినిధి:కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మరోసారి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. కూకట్పల్లి డివిజన్ దయరుగూడకు చెందిన జిల్లెల రాణి (56), భర్త నరేందర్ రెడ్డి, కుడి కన్ను చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రిలో చేరిన నేపథ్యంలో ఆమెకు ఆర్థికంగా తోడ్పాటుగా లక్ష రూపాయల (1,00,000) లెటర్‌ను అందించారు. ఈ కార్యక్రమాన్ని కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆయన చేతుల మీదుగా నరేందర్ రెడ్డి లెటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బండి రమేష్ గారు, ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన సమయంలో ఇలాంటి ఆర్థిక సహాయాలను అందిస్తున్నదని తెలిపారు. ప్రజలు ఎటువంటి సంకోచం లేకుండా ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, తన భార్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ సహాయం అందించడంలో కీలక పాత్ర పోషించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కి, సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సహాయం తమ కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని, ప్రభుత్వంపై మరింత నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి బాలాజీ, మేకల రమేష్, తూము సంతోష్, గంధం రాజు, మేకల సుదర్శన్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## ఏఆర్సి ట్రేడర్స్ మార్ట్ హోల్‌సేల్ ఘనంగా ప్రారంభం



హయత్ నగర్, 26 ఏప్రిల్ (నగర నిజం) : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మునగనూరు పెద్దమ్మ తల్లి దేవాలయం సమీపంలో ఏఆర్సి ట్రేడర్స్ మార్ట్ భవిష్యత్తు అనే ప్రోడక్ట్తో నూతన ఒరవడితో హోల్‌సేల్ ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగొని రవీందర్ గౌడ్, రాష్ట్ర ఏఐసిసి నాయకులు గజ్జి భాస్కర్ యాదవ్, రాష్ట్ర యువ నాయకులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... వినియోగదారులకు నాణ్యమైన సరుకులు అందించడం ముఖ్య లక్ష్యమని తెలిపారు. నిర్వాహకుడు హనుమర్ల వీర బ్రహ్మాచారి మాట్లాడుతూ హోల్‌సేల్, రిటైల్ విధానంలో అన్ని రకాల సరుకులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇంటికి అవసరమైన పప్పులు, దినుసులు, జనరల్ స్టోర్‌కు సంబంధించిన వస్తువులు ఒకేచోట లభిస్తాయని తెలిపారు. ఎమ్మార్పీ ధరపై 5 శాతం డిస్కౌంట్ అందిస్తున్నామని, ఈ ఆఫర్ నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆవిష్కృతమైన నూతన వ్యాపార సంస్థ



కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 26 (నగర నిజం ప్రతినిధి ):పట్టణంలోని ఓ ప్రముఖ ప్రాంతంలో నేడు నూతన వ్యాపార సంస్థను ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, అభిమానులు మరియు ప్రాంతీయ ప్రజలు భారీగా హాజరయ్యారు. శుభముహూర్తంలో రిబ్బన్ కట్ చేసి సంస్థ కార్యకలాపాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆహ్వానితులు, ఈ సంస్థ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించబడతాయని తెలిపారు. అలాగే, ఈ ప్రారంభం ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడమే కాకుండా, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తుందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాలు, సంప్రదాయ అలంకరణలతో కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులు సంస్థను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ కొత్త వ్యాపార సంస్థ విజయవంతంగా కొనసాగాలని, భవిష్యత్తులో మరింత విస్తరించాలని స్థానికులు ఆకాంక్షించారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నగరనిజం ప్రతినిధి):శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మియాపూర్ డివిజన్‌లోని ప్రశాంత్ నగర్, శేరిలింగంపల్లి డివిజన్ పాపి రెడ్డి కాలనీ మరియు మాతృశ్రీ నగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ధర్మాన్ని కాపాడడం కోసం అమ్మవారు తీసుకున్న మహత్తర నిర్ణయం నేటికీ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు. ఆర్య వైశ్య సమాజాన్ని ఒకే తాటిపైకి తీసుకువచ్చిన గొప్ప మహానుభావురాలిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజు, మన్నేపల్లి సాంబశివ రావు, యలమంచి ఉదయ్, మల్లేష్, నాగరాజు, అప్పారావు, అలీ, కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26, నగర నిజం ప్రతినిధిశేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మియాపూర్ డివిజన్, ప్రశాంత్ నగర్ కాలనీలోని హనుమాన్ దేవాలయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ వి. జగదీశ్వర్ గౌడ్ గారు పాల్గొని, స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయం భక్తి శ్రద్ధలతో నిండిపోయి, భక్తుల సందడి కనిపించింది. ఈ సందర్భంగా శ్రీ జగదీశ్వర్ గౌడ్ గారు మాట్లాడుతూ, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానుభావురాలని పేర్కొన్నారు. తన స్వేచ్ఛను, గౌరవాన్ని కాపాడుకునేందుకు రాజసత్తాను సవాలు చేసిన ఆమె ధైర్యం స్త్రీ శక్తికి చిరస్మరణీయమైన ఉదాహరణగా నిలిచిందని తెలిపారు. ఆమె జీవితం నైతిక విలువలు, ఆత్మగౌరవం, ధైర్యానికి ప్రతిబింబమని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సాంబశివరావు, సత్య, గిరి, రాజు, భరత్, ప్రవీణ్, బాబు, రత్నాచారి, నాగసాయి తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నగరనిజం
27 సోమవారం,ఏప్రిల్,2026

# ఇటిక్యాలలో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు




రాయికల్ ఏప్రిల్ 26 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గౌడ శెట్టి ముత్యంపేట నర్సాగౌడ్ తన బృందంతో కలిసి ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనం వండి నెత్తిపై పెట్టుకుని డప్పు చప్పుళ్ల మధ్య పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ అమ్మవారికి సమర్పించారు. తమ పిల్లలు, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, గౌడ సంఘ సభ్యులు, కౌడిన్య యూత్ సభ్యులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# రంగారెడ్డి అదనపు కలెక్టర్‌గా డా. కిరణ్మయి కొప్పిశెట్టి పదవీ బాధ్యతలు

**బాన్సువాడ సబ్ కలెక్టర్‌గా విశేష సేవల అనంతరం కొత్త బాధ్యతలు చేపట్టిన అధికారి**



రంగారెడ్డి, ఏప్రిల్ 26 (నగర నిజం): రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ సబ్ కలెక్టర్‌గా సేవలందించిన ఆమె, ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ఈ పదవికి నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో పరిచయ సమావేశం నిర్వహించిన డా. కిరణ్మయి, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, వేగం, సమన్వయం ముఖ్యమని పేర్కొన్నారు. స్థానిక సంస్థల పనితీరును మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. గ్రామీణ, పట్టణ స్థాయిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం నేటి సమాజానికి మార్గదర్శకం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 26 :వికారాబాద్ జిల్లా తాండూర్ పరిధిలోని ఖాంజాపూర్ బ్రహ్మంగారి గుట్ట పైన శ్రీశ్రీశ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయ నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బ్రహ్మంగారి గుట్ట పై నూతనంగా నిర్మించ తలపెట్టినశ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూసమాజంలో రాబోయే మార్పులను తన కాలజ్ఞానంతో ముందే దర్శించి, లోకాన్ని చైతన్య పరిచిన గొప్ప మహనీయుడు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి అని అన్నారు. బ్రహ్మంగారి బోధనలు నిత్య నూతనమని, భవిష్యత్తును ముందే ఊహించి చెప్పిన ఆయన శక్తి అమోఘమని కొనియాడారు. భక్తి మార్గం ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందని, తాండూరు నియోజకవర్గంలో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లేలా ఈ ఆలయాన్ని తీర్చిదిద్దడం శుభపరిణామమని పేర్కొన్నారు. దేవాలయ నిర్మాణానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. తాండూరు ప్రాంత ప్రజలందరిపై ఆ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## జనగణన-2027 తొలి దశకు శ్రీకారం...

# స్వీయ గణనకు ప్రజలు ముందుకు రావాలి: కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఆన్‌లైన్ నమోదు... మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన**



రంగారెడ్డి, ఏప్రిల్ 26 (నగర నిజం): జిల్లాలో జనగణన--2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు, అధికారులు బాధ్యతగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె. శ్రీనివాస్, డి.ఆర్.ఓ టి.ఎల్. సంగీతలతో కలిసి ఇండ్ల గణన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా తన వివరాలను పోర్టల్‌లో నమోదు చేసి ప్రక్రియను ప్రారంభించారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు https://se.census.gov.in పోర్టల్‌లో స్వీయ గణనకు అవకాశం ఉంటుందని తెలిపారు. భారత ప్రభుత్వం చేపడుతున్న జనగణన--2027 ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన, రెండవ దశలో 2027 ఫిబ్రవరి 9 నుంచి 28 వరకు జనాభా గణన మరియు కుల గణన నిర్వహిస్తారని వివరించారు. ప్రజలు స్వీయ గణనలో పాల్గొని, తరువాత ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్‌కు సరైన సమాచారం అందించాలని సూచించారు. నమోదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. స్వీయ గణనలో భాగంగా పౌరులు సెన్సస్ పోర్టల్‌లో 33 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవచ్చని తెలిపారు. ఈ డేటా ఆధారంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతాయని చెప్పారు. మొదటిసారిగా ఈ ప్రక్రియ పూర్తిగా డిజిటల్ రూపంలో జరుగుతుండటం ప్రత్యేకతగా పేర్కొన్నారు. రోజుకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు ఎప్పుడైనా వివరాలు నమోదు చేసుకోవచ్చని, నమోదు అనంతరం వచ్చే 'ఎస్ఈఐడి'ను భద్రపరచుకుని, ఎన్యూమరేటర్‌కు చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెన్సస్ ఇన్‌చార్జి శిరీష, ఎన్నికల/సెన్సస్ విభాగం అధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హక్కుల కోసం టీఆర్ఎస్ ధర్మయుద్ధం జాగృతి రాష్ట్ర కార్యదర్శి మురళీ కృష్ణ




మెదక్ బ్యూరో: నగర నిజం :సంగారెడ్డి, ఏప్రిల్ 26: పంచజన్యం శంఖారావంలా తెలంగాణ ప్రజల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ఒక ధర్మయుద్ధాన్ని ప్రారంభించిందని రాష్ట్ర జాగృతి కార్యదర్శి ఇ.మురళీ కృష్ణ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావం అనంతరం ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి విస్తృత కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇటీవల పార్టీ తరఫున ప్రకటించిన అజెండాను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. "పంచజన్యం" ప్రాముఖ్యతను వివరించిన ఆయన, మహాభారతంలో శ్రీకృష్ణుడు ఊదిన శంఖం ధర్మయుద్ధానికి సంకేతంగా నిలిచినట్లే, నేటి సమాజంలో అన్యాయాలపై పోరాటానికి కూడా అదే స్ఫూర్తి అవసరమని పేర్కొన్నారు. నాయకురాలు కవితమ్మ ధర్మయుద్ధం కోసం శంఖారావం పూరించినట్లు, ప్రజల హక్కుల కోసం బలమైన పిలుపునిచ్చారని చెప్పారు. ఆమె నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మద్ది శ్రీనివాస్ రెడ్డి, చంద్రిక కరుణాకర్, నాల్ల కృష్ణ మోహన్, సారా నితిన్ కుమార్, కళ్ళెం సాయి కాంత్ గౌడ్, తంగడిపల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల భద్రత-మాదక ద్రవ్యాల నిర్మూలనపై వారోత్సవాలు

# విజయవంతం చేయాలి: కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**ఏప్రిల్ 27 నుంచి మే 5 వరకు ప్రత్యేక కార్యక్రమాలు... అధికారులకు దిశానిర్దేశం**

రంగారెడ్డి, ఏప్రిల్ 26 (నగర నిజం): జిల్లాలో ఏప్రిల్ 27 నుంచి మే 5 వరకు నిర్వహించనున్న "బాలల భద్రత ‎ఢ రక్షణ మరియు మాదక ద్రవ్యాలకు వద్దు చెప్పండి" సంక్షేమ వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఐసిడిఎస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఇప్పటికే మూడు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఇదే ఉత్సాహంతో బాలల భద్రత మరియు మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను కూడా విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రోజువారీ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలని, ముఖ్యంగా యువతలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించడంతో పాటు బాలల రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, డిప్యూటీ కలెక్టర్ కె. శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి శ్రీలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి, ఆర్డీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద పార్క్ అభివృద్ధికి చర్యలు మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హామీ




ఎల్బీనగర్, ఏప్రిల్ 26 (నగర నిజం) బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్‌జీఓస్ కాలనీలో ఉన్న స్వామి వివేకానంద పార్క్ అభివృద్ధికి కృషి చేస్తామని జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటైన సందర్భంగా సభ్యులు ఆయనను కలిసి పార్క్‌లో ఉన్న సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ, పార్క్‌లో ఉన్న ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, వాకర్లకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రావు, సీనియర్ నాయకులు శంకరయ్య గౌడ్, చిన్న యాదవ్, కౌశిక్ మహర్షి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు సంజీవ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మంచి రెడ్డి వెంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి, జగన్ రెడ్డి, మోహన్ రెడ్డి, నారాయణ, రవీందర్ రెడ్డి, రవిశంకర్, వీరస్వామి గౌడ్, రామకృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు హాజరయ్యారు.

నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక
27 సోమవారం,ఏప్రిల్,2026

# సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

### అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్





నగర నిజం సంగారెడ్డి జిల్లా అమీన్పూర్, ఏప్రిల్ 26: భారతీయ సనాతన ధర్మం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని, అటువంటి గొప్ప ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం సాయంత్రం బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్ గూడలో నిర్వహించిన 'హిందూ సమ్మేళనం' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలు భావి తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మం కేవలం ఒక మతం మాత్రమే కాదని, అది ఒక జీవన విధానమని ఆయన కొనియాడారు. హిందువులందరూ ఐక్యంగా ఉండి ధర్మ రక్షణకు నడుం బిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, హిందూ సమ్మేళనం కార్యక్రమ నిర్వాహకులు, స్థానిక నేతలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మార్వాడి శ్మశానవాటిక నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి




నగరనిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 26 :వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని అంతారం సమీపంలో మార్వాడి సమాజం వారికి కేటాయించిన స్థలంలో శ్మశానవాటిక నిర్మాణానికి మార్వాడి సమాజం పెద్దలతో కలిసి ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి భూమి పూజ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్రెడ్డి, సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్, ఏఎంసి చైర్మన్ నర్సింలు, కౌన్సిలర్లు, మార్వాడి సమాజం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


# హయత్ నగర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం




హయత్ నగర్, 26 ఏప్రిల్ (నగర నిజం) : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ మండల కార్యాలయం ఆవరణంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర స్వయం సేవక్ సంస్థకు 100 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విశేషంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు వేద మంత్రోచ్చారణలతో వాతావరణం ఆధ్యాత్మికంగా మారింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వామి సిత ప్రజ్ఞానంద సరస్వతి హాజరై హిందూ సంప్రదాయాల ప్రాముఖ్యతపై విస్తృతంగా వివరించారు. భారతదేశమంతా హిందూ సమ్మేళనం పండగగా జరుపుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు. మన సంస్కృతి, ఆచారాలు తరతరాలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలు బలోపేతం కావడానికి ఇటువంటి సమ్మేళనాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పలు ధార్మిక ప్రసంగాలు, భక్తి గీతాలు పాల్గొన్నవారిని ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి శీతల పానీయాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాఖ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తి భావంతో సాగింది.



# హస్తినాపురం మాజీ కార్పొరేటర్ కుమార్తె వివాహానికి పుష్పనీలా గౌడ్ హాజరు



ఎల్బీనగర్, ఏప్రిల్ 26 (నగర నిజం): తుక్కుగూడ సరస్వతి గూడలోని జేబీస్ అరణ్యంలో హస్తినాపురం మాజీ కార్పొరేటర్ సుజాత నాయక్ కుమార్తె లక్ష్మీ ప్రసన్న-ప్రశాంత్‌ల వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు "టీజేఎస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్తూరి పుష్పనీలా గౌడ్" హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. వివాహానికి రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి కుమారుడి వివాహానికి పుష్పనీలా గౌడ్ హాజరు



ఎల్బీనగర్, ఏప్రిల్ 26 (నగర నిజం): మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు తోటకూర లక్ష్మీ దంపతుల చిన్న కుమారుడు శ్రావణ్ యాదవ్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టీజేఎస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్తూరి పుష్పనీలా గౌడ్ హాజరై నూతన వధూవరులను అభినందించి ఆశీర్వదించారు. వివాహానికి రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సందడిలో కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది.

# వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 26::వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని తులసి గార్డెన్ లో లక్కాకుల వీరమణి - జగ్గన్నాధం కుమార్తె శ్రావ్య - నాగేష్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.ఇట్టి కార్యక్రమం లో స్థానిక ప్రజా ప్రతినిధులు యువ నాయకులు బిర్కెట్ రఘు, భగవాన్, సంకేత్, పవన్, కాంతు, తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ సమాజం ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు

**1061 ఓటర్లలో 855 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు**

**80% భారీ పోలింగ్ నమోదు**

**ఉదయం మందకొడిగా ప్రారంభమైన ఓటింగ్ తరువాత జోరుగా కొనసాగింపు**

**భద్రేశ్వర దేవాలయంలో కోలాహలంగా ఓటింగ్**

**సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు**

**గెలుపుకు సుమారు 300 ఓట్లు అవసరం అంచనా**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 26:వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని వీరశైవ సమాజం ఎన్నికలు ఆదివారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగింది. మొత్తం 1061 మంది ఓటర్లకు గాను 855 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం.ఈ మేరకు మొత్తం పోలింగ్ శాతం 82 శాతంగా నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ మందకొడిగా సాగినా, అనంతరం ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఉత్సాహంగా ఓటు వేశారు. దీంతో మధ్యాహ్నానికి పోలింగ్ వేగం గణనీయంగా పెరిగింది.ఈ ఎన్నికలు భద్రేశ్వర దేవాలయంప్రాంగణంలో నిర్వహించగా, అక్కడ కోలాహల వాతావరణం నెలకొంది. ఓటింగ్ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్సులను ఎన్నికల అధికారులు సీజ్ చేసి భద్రపరిచారు.ఇక సాయంత్రం 5 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని అధికారులు వెల్లడించారు. పోలింగ్ సరళిని బట్టి గెలుపు కోసం అభ్యర్థులు సుమారు 300 ఓట్లు సాధించాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు. దీంతో సాయంత్రానికి అభ్యర్థుల భవితవ్యంపై స్పష్టత రానుంది.ఎన్నికల నిర్వహణలో సిబ్బంది కృషి విశేషంగా నిలిచింది. వారు ఎంతో శ్రమించి ఓటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. మొత్తం మీద వీరశైవ సమాజం ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో ఎన్నికప్రధానఅధికారి-బి. నారాయణ, సహాయ అధికారులు కే. ప్రకాష్, కె. సతీష్ కుమార్,వీ.సంగమేశ్వర, సి. రాజశేఖర్ పోలింగ్ సిబ్బంది. బి. సిద్ధరామేశ్వర్,బి. శివ ప్రసాద్, జి. బస్వరాజ్, ఎ .చంద్రశేఖర్, మల్లికార్జున, ఎల్. శివప్రసాద్, పి. శ్రీధర్,మహేశ్వరప్ప, హెచ్ . అనిల్ కుమార్,బి. ఉదయ్ కుమార్, బి. ప్రమోద్ సమాజ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నగరనిజం

27 సోమవారం,ఏప్రిల్,2026

# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 26వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని జిపిఆర్ గార్డెన్స్ లో మిత్రు నాయక్ కోడలి వివాహ వేడుక, వినాయక కన్వెన్షన్ లో బషీరాబాద్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి కూతురు వివాహ వేడుక, భవాని ఫంక్షన్ హాల్ లో రాంపూర్ సర్పంచ్ కుమారుని వివాహ వేడుక, ఆర్యవైశ్యలో మారేపల్లి వాస్తవ్యులు రవీందర్ రెడ్డి కూతురు వివాహ వేడుక, రాయల్ ఫంక్షన్ హాల్ లో చంగోల్ వాస్తవ్యులు గోపాల్ రెడ్డి కుమారుని వివాహ వేడుకలో, తులసి గార్డెన్స్ లో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.అదే విదంగా సల్ల గార్డెన్స్ లో యువ నాయకులు అశోక్ వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం కుమార్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.

# 27వ తేదీ నుండి మే 2వ తేదీ వరకు - బాలల భద్రత ఑ రక్షణ మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారం

**పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ గూగుల్ మీట్ ద్వారా అధికారులను ఆదేశించారు.**



మెదక్ బ్యూరో నగర నిజం 27 ఏప్రిల్ 2026ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా సంక్షేమ శాఖ, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, పోలీస్ వివిధ సంక్షేమ శాఖ అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించి27వ తేదీ నుండి మే 2వ తేదీ వరకు - బాలల భద్రత ఑ రక్షణ మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారంనిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 27వ తేదీ నుండి మే 2వ తేదీ వరకు - బాలల భద్రత ఑ రక్షణ మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారంపటిష్టంగా నిర్వహించేందుకు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు ఇందుకుగాను ఆర్డీవోలు, ఎంపీడీవోలు, పోలీస్ , మండల ప్రత్యేక అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీన శిశు సంరక్షణ సంస్థలలో అనంతర సంరక్షణ, పోలీస్ శాఖ/ఈగిల్ టీమ్ ద్వారా స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, ఉంటుందన్నారు.28వ తేదీన బాల్య వివాహం బతుకు ఆగం, కౌమార గర్భాలు, పలాయన కేసులు, బాల్య వివాహాలపై అవగాహన నినాదంతో స్నేహ గ్రూప్ సమావేశాలు ఉంటాయన్నారు.29వ తేదీ- సైబర్ నేరాలపై అవగాహన, గ్రామ బాలల రక్షణ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.30వ తేదీన - కలెక్టరేట్ కార్యాలయంలో దత్తత కార్యక్రమం మరియు అవగాహన కల్పించడం, దత్తత సహాయ కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉయ్యాలలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే -01 తారీఖున బాల్ భరోసా ప్రారంభ అభివృద్ధి స్క్రీనింగ్ పిల్లల చిన్ననాటి దశ 0 నుంచి 5 సంవత్సరాలు మెదడు అభివృద్ధికి చాలా ముఖ్యమైన కాలం బాల్ భరోసా కార్యక్రమం ద్వారా పిల్లల అభివృద్ధిలో ఉండే ఆలస్యాలను ముందుగానే గుర్తించి వారికి సమయానికి అనవసరమైన సహాయం అందించడం పై దృష్టి పెడుతుంది ఈ కార్యక్రమం మండల ప్రతి గవర్నమెంట్ హాస్పిటల్ లో నిర్వహించడం జరుగుతుంది 2అఎ మత్తు పదార్థాల దుర్వినియోగ నివారణ మత్తు పదార్థాలు దుర్వినియోగం అంటే డ్రగ్స్ మద్యం లేదా పొగాకు వంటి పదార్థాలను హానికరంగా ఉపయోగించడం కామర దశలో ఉన్న పిల్లలకు కొన్ని కారణాల వల్ల ఇవి ఉపయోగించడం ప్రారంభించడం కాబట్టి ముందుగానే నివారణ చాలా ముఖ్యమైందని తెలిపారు. సంక్షేమ వారోత్సవాలను పండుగ వాతావరణం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులనుఆహ్వానించిఅధికారులందరూ బాధ్యతగా పనిచేయాలన్నారు.ఈ గూగుల్ మీట్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, ప్రత్యేక అధికారులు మండల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



ద

ఎల్బీనగర్, ఏప్రిల్ 26 నగర నిజం) వనస్థలిపురం హుడా సాయినగర్ కాలనీలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, సేవా భావం మరింత పెంపొందించాలని పిలుపునిచ్చారు. వాసవి అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా, గౌరవ అధ్యక్షులు సునీల్ కుమార్ గుప్తా, అధ్యక్షులు కిరణ్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ గుప్తా, కోశాధికారి వెంకటేశ్వర్లు గుప్తా, ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ గుప్తా, సుధాకర్ గుప్తా, సహాయ కార్యదర్శులు కిరణ్ గుప్తా, మల్లికార్జున గుప్తా, నిర్వహణ కార్యదర్శి ఆనంద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక నాయకులు, కాలనీవాసులు, మహిళలు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత కలెక్టర్ ప్రతిమా సింగ్

**రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న వాసవి మాత జయంతి ఉత్సవాలను మెదక్ కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు.**




మెదక్ బ్యూరో :26 ఏప్రిల్ 2026ఆదివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వాసవి మాత జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మండల ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ, జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి నాడు వాసవి మాతా జయంతి ఉత్సవాలను రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా వాసవి మాత జయంతిని జరుపుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల కులదేవతగా వాసవి మాతకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, ఆర్యవైశ్య సంఘం నాయకులు చంద్రపాల్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పల్లెర్ల రవీందర్, ప్రధాన కార్యదర్శి బుక్క అశోక్,కోషధికారి మరుమల్ల అశోక్ ఆర్యవైశ్య సంఘం ఉత్సవ కమిటీ చైర్మన్ రాయ కంటి నాగరాజు, ఆర్యవైశ్య సంఘం మేడం బాలకృష్ణ, రాగి అశోక్, పట్టణ కార్యదర్శి బచ్చు పార్థివనాథ్, ఉప్పల శ్రీకాంత్,కోవూరి శ్రీనివాస్,షిర్నా రాజేశ్వర్,ఆర్యవైశ్య సంఘం నాయకులు చంద్రపాల్,వుట్కూరి వీరేశం, కౌన్సిలర్ శివరామకృష్ణ , కొండా శ్రీనివాస్,పురం వెంకట నారాయణ కొమ్మ వెంకటేష్,బజ్జూరి బిక్షపతి, మురళి,పొగాకు రామకృష్ణ వనజ, సుష్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట్ వాసవి కాలనీ లోని వాసవి టిఫిన్స్‌లో అన్ని రకాలైన టిఫిన్లు లభ్యం



కొత్తపేట్/నగర నిజం : కొత్తపేట్ లోని వాసవి కాలనీలో అష్టలక్ష్మి టెంపుల్ దారిలో ప్రొప్రైటర్ నాగార్జున్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన వాసవి టిఫిన్స్ లో అన్ని రకాలైన టిఫిన్లు ఎంతో రుచికరంగా లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ మావద్ద అన్ని రకాలైన టిఫిన్లు ఇడ్లీ, దోశ, వడలు, పూరీలు, సరికొత్త రుచితో అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు అయితే గీ కారం దోశ, పిజ్జా దోశ, పెసరట్టు, రాగి దోశ మా వాసవి టిఫిన్స్ లో ప్రత్యేకం అని పేర్కొన్నారు. మా దగ్గర తయారు చేసే టిఫిన్స్ లలో మైదా అట్లాగే ఫామ్ ఆయిల్ ఉండవని, అతంటిక్, ఇంట్లో తయారు చేసిన విధంగా హోమ్లి ఫుడ్ అని అన్నారు. మాకు ప్రజల్లో విశేష ఆదరణ ఉందని అన్నారు. వచ్చిన కస్టమర్ మళ్లీ మళ్లీ వస్తారని అలాంటి టేస్ట్ మా వద్ద ఉంటుందని అన్నారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేయండి మా టిఫిన్స్ ను ఆస్వాదించండని కోరారు. మరిన్ని వివరాల కొరకు 8328102943 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# నాగోల్ గౌడ సంఘం అధ్యక్ష ఎన్నికకు పోటాపోటీ





నాగోల్/నగర నిజం : నాగోల్ గౌడ సంఘం ఎన్నికలకు సంబంధించి ఇరు వర్గాలు పోటీ పడడంతో ఎన్నిక గందరగోళంగా మారింది. ఇంద్రాల రమేష్ గౌడ్, బద్దం వెంకటేష్ గౌడ్ 2 ప్యానల్ మధ్య ఆదివారం జరగాల్సిన సంఘం ఎన్నికలు అయోమయ పరిస్థితికి దారితీసాయి. రెండు వర్గాలు పోటీ పడడంతో ఎన్నికలు నిర్వహించడానికి ఫోర్మాన్ కమిటీ నిర్ణయించింది. కాగా ఆదివారం ఎన్నికలు నిర్వహించడానికి ఫోర్మాన్ కమిటీలోని ముగ్గురు సభ్యులు రాకపోవడంతో ఇంద్రాల రమేష్ గౌడ్ ప్యానల్ సభ్యులు సుమారు 200 పైచిలుకు సభ్యుల సంతకాలతో కూడిన పత్రాన్ని ఫోర్మాన్ కమిటీలో ఉన్న ఒక సభ్యుడు, గీతా కార్మిక సహకార సంగం అధ్యక్షుల సమక్షంలో సమర్పించగా రమేష్ గౌడ్ ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించుకున్నారు. అట్లాగే బద్దం వెంకటేష్ గౌడ్ ప్యానల్ కూడా తమకు కూడా మెజార్టీ ఉందని సంతకాల సేకరణ చేసి ఏకగ్రీవంగా తీర్మానించాలని ఫోర్ మెన్ కమిటీని విజ్ఞప్తి చేశారు.

**త్వరలో ఎన్నికలు ఏకగ్రీవం....**

ఫోర్మాన్ కమిటీలో ముగ్గురు సభ్యులైన కట్ట ఈశ్వరయ్య గౌడ్, కోలన్ నరసింహ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనంజయ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి త్వరలో ఇరుపక్షాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవంగా ఎన్నికలు జరగడానికి చొరవ తీసుకుంటామన్నారు. గ్రామంలోని కులస్తులందరూ ఏకతాటిపై ఉంటూ ఎన్నికలు కూడా ఏకగ్రీవంగా జరిగేందుకు తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా గ్రామంలో ఎప్పుడు ఎన్నికలు నిర్వహించలేదని గత సాంప్రదాయం ప్రకారమే ఈసారి కూడా అందరి ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా గౌడ సంఘం కమిటీ ఎన్నుకుంటామన్నారు. ఎవరు అపోహలకు పోవద్దని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, కుల సభ్యులందరూ ఏకతాటిపై ఉండాలని వారు సూచించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE